



# చలన చిత్రం



## గ్లామరస్‌గా తయారైన హన్సిక

సినిమా రంగం గ్లామర్ ప్రపంచం. స్టార్ హీరోయిన్ల నుంచి వర్ధమాన హీరోయిన్ల వరకూ స్కిన్ షో ప్రదర్శిస్తుంటారు. హీరోయిన్ హన్సిక కూడా ఇందుకు మినహాయింపు కాదు. ఈ ముంబై బ్యూటీ ఆది నుంచి దక్షిణాదినే నమ్ముకుంది. కోలీవుడ్‌లో ధనుష్‌కు జంటగా మాప్పిళై చిత్రంతో పరిచయం అయ్యింది. బొద్దుగా, ముద్దుగా ఉంటే ఈ అమ్మడిని చిన్న కుష్బూ అని పిలిచేవారు. అలాంటి ఇమేజ్‌తో పలు చిత్రాలు చేసిన హన్సికకు ఒక దశలో అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో అందంపై దృష్టి పెట్టిన ఈ అమ్మడు వర్కౌట్స్ చేసి బాగా చిక్కింది. దీంతో మళ్లీ అవకాశాలు వరుస కడుతున్నాయి. అయితే సక్సెస్ మాత్రం దరి చేరడం లేదు. ఇటీవల ఎన్నో ఆశలు పెట్టుకుని శింబుతో కలిసి హీరోయిన్ సెంట్రిక్ కథాచిత్రంలో నటించిన మహా చిత్రం నిరాశ పరచింది. ఇది హన్సిక అర్ధ సెంచరీ చిత్రం కూడా.తాజాగా గ్లామరస్ ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. ఇటీవలే పుట్టిన రోజు వేడుకను జరుపుకున్న హన్సిక, పొట్టి దుస్తులు ధరించి నడిరోడ్డుపై విన్యాసాలు చేస్తూ వార్తల్లోకి ఎక్కింది.



## ఆర్ఆర్ఆర్ మూవీపై ఆర్జీవీ సంచలన కామెంట్స్

### అదో సర్కస్ ఫీట్‌లా ఉందంటూ సెటైర్లు

ఆర్ఆర్ఆర్ మూవీపై సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి షాకింగ్ కామెంట్ చేశారు. ఆ చిత్రాన్ని సర్కస్‌తో పోల్చాడు. ముఖ్యంగా ఆ సినిమాలో బ్రిడ్జ్ దగ్గర పిల్లాడిని కాపాడే సీన్‌లో రామ్‌చరణ్, ఎన్టీఆర్ సర్కస్ చేస్తున్నట్లు అనిపించిందన్నారు. ఇటీవల ఆయన ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. తనను తప్పుగా అర్థం చేసుకోవద్దని.. సర్కస్ చూస్తున్నప్పుడు ఎలాంటి ఉత్సాహం కలుగుతుందో.. థియేటర్‌లో ఆర్ఆర్ఆర్ చూస్తే అలాంటి భావననే కలిగిందన్నారు. ఇక మణిరత్నం గురించి అడగ్గా.. ఆయన చిత్రాలేవి తనకు నచ్చవని చెప్పారు.'మణిరత్నానికి నా సినిమాలేవి నచ్చవు. నాకు కూడా ఆయన చిత్రాలు నచ్చవు. ఒక్కసారి ఇద్దరం కలిసి స్క్రిప్ట్ వర్క్‌లో కూర్చొన్నాం. నా మాట ఆయన వినలేదు.. ఆయన మాట నేను వినలేదు. చివరకు సినిమాలు మాత్రం విడుదలయ్యాయి. అవి 'దొంగ దొంగా', 'గాయం'. ఈ రెండు సినిమాల్లో మా ఇద్దరి పేర్లు వేసుకున్నాం'అనీ ఆర్జీవీ చెప్పకొచ్చాడు. ఇంకా మాట్లాడుతూ.. కాలేజీ రోజుల్లో కమ్యూనిష్టు భావాజలాన్ని కలిగి ఉండేవాడిననని.. కానీ అయాన్ ర్యాండ్ పుస్తకాలు చదివినప్పటి నుంచి తనలో మార్పు వచ్చిందన్నారు. ఫెమినిజం అంటే స్త్రీలకోసం పోరాడటం కాదని.. స్త్రీలను ప్రేమించడం అని చెప్పాడు. తన కెరీర్‌లో 'క్షణక్షణం', 'సర్కార్'చిత్రాలకే సరిగ్గా స్క్రిప్ట్ రాసి, సరైన నటీనటులను ఎంచుకున్నానని, మిగిలిన చిత్రాలన్ని ఫలానా హీరోతో చేయాలని అనుకోలేదని ఆర్జీవీ అన్నాడు.



## గాడ్‌ఫాదర్‌లో కాపీ మ్యూజిక్..

### తమన్‌పై నెటిజన్ల ట్రోల్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా మోహన్ రాజా దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా గాడ్‌ఫాదర్ టీజర్‌ను చిరంజీవి బర్త్‌డే సందర్భంగా సోమవారం విడుదల చేశారు. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగా మ్యూజిక్‌పై ట్రోలింగ్ నడుస్తుంది. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా బీజీఎమ్ అచ్చం వరుణ్ తేజ్ గని టైటిల్ సాంగ్‌లా ఉందని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. తీరు మార్చుకోకుండా మక్కీకి మక్కీ దించేశాడంటూ తమన్‌ను తెగ ట్రోల్ చేస్తున్నారు. మెగాస్టార్ సినిమాకు కూడా ఇలా కాపీ కొడతావా అంటూ నెటిజన్లు తమన్‌పై మండిపుతున్నారు. దీనికి సంబంధించిన వీడియోలను నెట్టింట వైరల్ చేస్తూ తమన్ తీరును ఎండగడుతున్నారు. కాగా గని సినిమాకు కూడా మ్యూజిక్ ఇచ్చింది తమనే కావడం విశేషం. ఈ సినిమాలో నయనతార, సత్యదేవ్ కీలక పాత్రలు పోషించారు. సల్మాన్‌ఖాన్ , దర్శకుడు పూరి జగన్నాథ్ అతిథి పాత్రలలో కనిపించనున్నారు. మోహన్ రాజాదర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఆర్‌బి చౌదరి, ఎన్వీ ప్రసాద్ కలిసి ర్మిస్తున్నారు. చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా టీజర్ విడుదలై యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతున్న సంగతి తెలిసందే. అయితే, తాజాగా త్ర సంగీత దర్శకుడు థమన్ ఈ సినిమా నుంచి త్వరలో ఫస్ట్ సింగిల్ రాబోతుందని తన ట్విట్టర్ ఖాతా ద్వారా అప్‌డేట్ ఇచ్చారు. ఈ రకు ఓ పోస్ట్ పెట్టారు. దీనిలో ఆయన ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషాల్‌తో కలిసి ఉన్నారు. దీనిని బట్టి చూస్తే 'గాడ్ ఫాదర్' మూవీలో ఓ ద్భుతమైన పాటను శ్రేయా ఘోషాల్‌తో పాడించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే, ఆమె తెలుగులో ఎన్నో అద్భుతమైన పాటలు పాడారు. ఇక ప్పుడు ఈ 'గాడ్ ఫాదర్' సినిమాలో పాడిన పాట ఎలా ఉండబోతుందో చూడాలి.కాగా, భారీ స్థాయిలో అక్టోబరు 5న దసరా కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఆచార్య సినిమా ఆశించినంతగా విజయాన్ని అందుకో లేదు. దాంతో ఇప్పుడు ఎలాగైనా 'గాడ్ ఫాదర్' సినిమాతో భారీ హిట్ కొట్టాలని చూస్తున్నారు. తాజా టీజర్‌తో భారీ అంచనాలు ఏర్పడిన ఈ సినిమాపై ఇప్పుడు వరుస అప్‌డేట్‌తో ఆ అంచనాలను రెట్టింపు చేయబోతున్నారు.




## 25న విడుదల కానున్న లైగర్

### ప్రమోషన్‌లో బిజీగా విజయ్,అనన్య పాండే

రౌడీ హీరో విజయ్ దేవరకొండ,అనన్య పాండే జంటగా నటించిన లైగర్ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో ఇప్పటికే మూవీ ప్రమోషన్స్‌లో వారు బిజీబిజీగా గడుపుతున్నారు. కాగా ఆ ఇద్దరు నటుల ఆన్ స్క్రీన్ పై కెమిస్ట్రీ గురించి అందరికీ తెలిసిందే. మరి ఆఫ్ స్క్రీన్ లో వారి మధ్య బంధం ఎలా ఉంటుందో స్వయంగా వారే తెలియజేశారు. లైగర్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా న్యూఢిల్లీకి చేరుకున్న ఈ స్టార్స్ ఒకరిపై ఒకరికున్న అభిప్రాయాలను పంచుకున్నారు.విజయ్ కొన్నిసార్లు అసలు తన మైండ్ లో ఏం ఆలోచిస్తున్నాడో అర్థం కాదని అనన్య పాండే చెప్పగా... అనన్య కాఫీ పెడితే తనకు నచ్చదని, అది చాలా భయంకరంగా ఉంటుందని విజయ్ దేవరకొండ అసహనాన్ని వ్యక్తం చేశాడు. ఈ క్రమంలోనే మళ్లీ తానే అనన్యపై ప్రశంసలు గుప్పించాడు. కేవలం 23ఏళ్ల వయసులోనే అనన్య ఎంతో సాధించిందని.. తాను కూడా ఆ వయసులో చేయగలుగుతానో లేదోనని అన్నాడు. నిజంగా ఇది ప్రేమో కాదో తనకు తెలియదు, కానీ ఈ వయస్సులో ఆమె చేస్తున్న పనిని తాను నిజంగా ప్రశంసిస్తానని చెప్పకొచ్చాడు. ఈ సందర్భంలోనే అనన్య పాండే విజయ్ పై ఉన్న ప్రేమను మరో రకంగా రివీల్ చేసింది. అతని ధైర్యం తనకు చాలా నచ్చుతుందని, సినిమా కథలు ఎంచుకునే విధానం, తాను ప్రవర్తించే విధానం తనకు బాగా నచ్చుతాయని తెలిపింది. ఈ సందర్భంగా అనన్య వేసే కొన్నిప్రశ్నలను సహిస్తూ వస్తున్నానని అని విజయ్ అంటే... తనకు మంచి ఫుడ్ అందించినా కూడా తనను ప్రశంసించడని అనన్య తెలిపింది. ఇక లైగర్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా వారిద్దరూ దేశంలోని 17 ప్రధాన నగరాలకు పైగా పర్యటించారు. ఈ సినిమా ఆగస్టు 25న పలు భాషల్లో విడుదల కానుండడంతో వీరిద్దరూ కాస్త ఎగ్జయింట్ గా, ఇంకాస్త నెర్వస్ గా ఉన్నామని చెప్పారు. అయితే ఈ చిత్రంతో విజయ్ హిందీ చిత్రసీమలో అరంగేట్రం చేయనుండగా... అనన్య కు ఇది మొదటి బహుభాషా చిత్రం.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,